క్లుప్తంగా

వైభవంగా గంగాహారతి



వేగావతి అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

బాడంగి: మండలంలోని పాల్తేరు గ్రామం కాశీ పుణ్యక్షేత్రాన్ని తలపించింది. పోలపాడ్యమి పర్వదినాన్ని పురస్కరించుకొని వేగావతి నది ఒడ్డున గంగా హారతి కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ముందుగా వేగావతి అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం నందీశ్వరునికి ఓం శాంతి సేవకులు దీపోత్సవం, నక్షత్రహారతి గంగాహారతిని వేడుకగా చేపట్టారు. ఈ ఉత్సవాన్ని తిలకించెందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాదిమంది భక్తులు తరలివచ్చారు.

బీమా నగదు అందజేత

మెంటాడ: మండలంలోని చల్లపేట గ్రామానికి చెందిన లోకారపు కృష్ణ ఇటీవల మరణించడంతో ఆయన సతీమణి గంగమ్మకు వైఎస్సార్ బీమా కింద ప్రభుత్వం ఆర్థిక సాయం మంజూరు చేసింది. తక్షణ సాయంగా రూ.10 వేలను గ్రామానికి చెందిన పీఏసీఎస్ అధ్యక్షుడు తాడ్డి రామచంద్రరావు బుధవారం మృతుని భార్యకు అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి

రేగిడి: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని డిప్యూటీ ఈఓ బ్రహ్మాజీ సూచించారు. మండలంలోని వెంకట రంగారాయపురం, కొత్త చెలికానివలస గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను బుధవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఉపాధ్యాయుల బయోమెట్రిక్ హాజరు, తరగతుల వారీగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు డైరీ మెంటైన్ చేయాలని సూచించారు. టీఎల్ఎంల ద్వారా బోధన విద్యార్థుల్లో ఆసక్తిని పెంచుతుందన్నారు. హెచ్ఎంలు చల్లపల్లి మురళి, చంద్రకళ తదితరులు ఉన్నారు.

ట్రైనీ కలెక్టర్ సుడిగాలి పర్యటన

మెంటాడ: ట్రైనీ కలెక్టర్ వెంకట్‌త్రివినాగ్ మండలంలో బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. పిట్టాడ, చల్లపేట, కైలాం సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయాల్లో సిబ్బంది పూర్తిస్థాయిలో లేకపోవడంపై మూమెంట్ రిజిస్టర్‌ను చెక్ చేశారు. అందులో తేడాలు ఉండటం గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం చల్లపేట ఆస్పత్రిని సందర్శించి అక్కడున్న రోగులతో మాట్లాడారు. వైద్యసేవలు అందుతున్న తీరుపై ఆరాతీశారు. అనంతరం చింతలవలసలో ఈవీఎంల ద్వారా ఓటింగ్ వేసే విధానంపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఆయన వెంట స్థానిక తహసీల్దార్ రామకృష్ణ ఉన్నారు.

గ్రామ సచివాలయం తనిఖీ

తెర్లాం: మండలంలోని కొరటాం గ్రామ సచివాలయాన్ని ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది హాజరు, రికార్డులను, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు. సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా చూడాలని సూచించారు. ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలకు సంబంధించి సచివాలయం పరిధిలో ఎంతమంది క్రీడాకారులను రిజిస్ట్రేషన్ చేయించారని అడిగి తెలుసుకున్నారు. ప్రతీ ఒక్కరూ ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

శివస్వాముల దీక్ష విరమణ

రాజాం: దీక్ష పూర్తికావడంతో శివస్వాములు బుధవారం దీక్షలు విరమించారు. పొగిరి గ్రామంలో ఉమా అగస్త్యేశ్వర స్వామి ఆలయం వద్ద వైవీ రమణ స్వామి ఆధ్వర్యంలో పరిసర గ్రామాలకు చెందిన సుమారు 2 వేల మంది శివస్వాములు దీక్ష విరమించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అంతకుముందు స్వాములంతా గ్రామంలో తిరువీధి నిర్వహించారు.

ఘనంగా తిరువీధి

సంతకవిటి: మండలంలో మందరాడ గ్రామంలో ముఖలింగేశ్వర స్వామి తిరువీధి బుధవారం ఘనంగా జరిగింది. స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఉంచి గ్రామంలోని పలువీధుల్లో ఊరేగించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కందిపప్పు తీసుకెళ్లాలి

బాడంగి: ప్రభుత్వ రేషన్ డిపో డీలర్లు ఎంఎల్ఎస్ పాయింట్‌లో నిల్వ ఉన్న మేరకు కందిపప్పు విడిపించాలని సీఎస్‌డీటీ స్వర్ణలత కోరారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మండలంలోని డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు నిర్ణీత గడువులోగా నిత్యావసర సరుకులను వినియోగదారులకు అందించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలను, పాఠశాలలకు సకాలంలో సరుకులు ఇవ్వడం లేదన్న ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. అమ్మిన సరుకుకు వెంటనే లెక్క చెప్పాలన్నారు.

చురుగ్గా పారిశుధ్య పనులు

సంతకవిటి: మండలంలోని మండవకురిటి గ్రామంలో బుధవారం పారిశుధ్య పనులు చేపట్టారు. సర్పంచ్ బత్తుల జ్యోతీశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామంలోని వీధికాలువల్లో పేరుకుపోయిన పూడికలను తొలగించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

అన్నదాత సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు
- పక్కి, కొట్టక్కిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



బొబ్బిలి: పక్కిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

రామభద్రపురం: ఆరుగాలం శ్రమించి పంటలు పండించే రైతులకు గిట్టుబాటు ధర అందించి, అన్నదాతల కళ్లల్లో ఆనందాన్ని చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కొట్టక్కి పీఏసీఎస్ వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రైతులు దళారుల మాయలో పడి మోసపోకూడదని, వారికి కనీస మద్దతు ధర లభించాలన్న ఉద్దేశంతో రైతుభరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తోందన్నారు. ప్రతీ గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆర్‌బీకేల ద్వారా ధాన్యం విక్రయించిన రైతులకు 21 రోజుల్లోనే వారి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేయనున్నట్లు చెప్పారు. ధాన్యం డబ్బులతో పాటు రవాణా, గోనె సంచులు, హమాలీ చార్జీలను కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, వైస్ ఎంపీపీ బెల్లాన ప్రసాద్, పీఏసీఎస్ అధ్యక్షుడు పత్తిగుళ్ల సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మునాయుడు, ఎంపీటీసీ రమణమ్మ, తహసీల్దార్ ఎ.సులోచరాణి, ఏఓ వెంకటయ్య, పలువురు నాయుకులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించండి



రామభద్రపురం: కొట్టక్కి పీఏసీఎస్ వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు

బొబ్బిలి: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. మండలంలోని పక్కి గ్రామంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించడం ద్వారా మద్దతు ధర పొందవచ్చని సూచించారు. రైతులు దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శంబంగి లక్ష్మీవేణుగోపాలనాయుడు, జెడ్పీటీసీ సంకిలి శాంతికుమారి, వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి శ్యాంసుందర్, సర్పంచ్ గంట పైడిరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు శంబంగి సూరప్పనాయుడు, సివిల్ సప్లై డీటీ రెడ్డి సాయికృష్ణ పాల్గొన్నారు.

ఆర్‌బీకేల్లో ధాన్యం కొనుగోలు



బాడంగి: రేజేరులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

బాడంగి: గ్రామాల్లోని రైతుభరోసా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వైస్ ఎంపీపీ బి.రమేష్, సర్పంచ్ బి.వెంకటనాయుడు కోరారు. మండలంలోని రేజేరులో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తడిచిన, రంగుమారిన ధాన్యం కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఏఓ కె.శిరీష మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ-క్రాప్‌లో నమోదైన రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. కార్యక్రమంలో వీఏఏ సాయికుమార్, టెక్నికల్ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు షురూ..



రేగిడి: అంబఖండిలో ధాన్యం కొనుగోలును పరిశీలిస్తున్న ఏఓ మురళీకృష్ణ

రేగిడి: మండలంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైంది. వన్నలి, చాటాయివలస, వండానపేట, లచ్చారాయపురం, మజ్జిరాముడుపేట, అంబకండి తదితర గ్రామాలకు చెందిన రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఆర్డర్లు తీసుకుని ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారు. పలు గ్రామాల్లోని కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు ప్రక్రియను మండల వ్యవసాయశాఖ అధికారి జి.మురళీకృష్ణ బుధవారం పరిశీలించారు. మండలంలో ఇప్పటివరకూ 410 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. మరో 390 మంది రైతులు నుంచి 25వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు.

అట్టడుగు వర్గాలకు సంక్షేమ ఫలాలు



రామభద్రపురం: కొట్టక్కి సచివాలయం వద్ద సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, నాయకులు



తెర్లాం: విజయరాంపురం సచివాలయం వద్ద ప్రభుత్వ పథకాల డాష్‌బోర్డును ప్రారంభిస్తున్న మండల అధికారులు, ప్రజాప్రతినిధులు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని, వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మరోసారి మరోసారి ముఖ్యమంత్రి అయితే అట్టడుగు వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు చేరువవుతాయని, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. బొబ్బిలి, రాజాం నియోజకవర్గాల్లోని పలు సచివాలయాల పరిధిలో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ జెండాలు ఎగురవేశారు. గ్రామ సచివాలయాల వద్ద సంక్షేమ పథకాల డాష్‌బోర్డులను ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. – సాక్షి నెట్‌వర్క్



బొబ్బిలి: రంగరాయపురంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ శంబంగి లక్ష్మీవేణుగోపాలనాయుడు, జెడ్పీటీసీ సంకిలి శాంతకుమారి, తదితరులు



సంతకవిటి: వాల్తేరులో సంక్షేమ లబ్ధిని తెలిపే డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ జి.స్వామినాయుడు



బాడంగి: దొంకినవలసలో సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డు వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు



మెంటాడ: పోరాం గ్రామంలో సంక్షేమ ఫలాల డిజిటల్ బోర్డును ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ లెంక సన్యాసప్పడు, తదితరులు



వంగర: మగ్గూరులో పార్టీ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ, పార్టీ మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు, తదితరులు



రాజాం: శ్యాంపురంలో డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రాజగోపాలనాయుడు, జెడ్పీటీసీ నర్సింహులు, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరావు, తదితరులు

మహిళా సంఘాల సంఖ్య పెరగాలి

- డీఆర్‌డీఏ పీడీ ఎ.కళ్యాణచక్రవర్తి



రాజాం: సమావేశంలో మాట్లాడుతున్న పీడీ కళ్యాణచక్రవర్తి

రాజాం: మహిళా సంఘాల సంఖ్య పెరగాల్సి ఉందని, గ్రామాల్లో కొత్త సభ్యుల వివరాలు సేకరించాలని డీఆర్‌డీఏ జిల్లా పీడీ ఎ.కళ్యాణచక్రవర్తి ఉద్యోగులకు సూచించారు. రాజాం వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద బుధవారం సంతకవిటి, రేగిడి మండలాలకు చెందిన వైఎస్ఆర్ క్రాంతి పథం సీసీలు, వీఓఏలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైకేపీ సిబ్బంది గ్రామ సంఘ సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. సంఘాలన్నీ ఏ గ్రేడ్‌లో ఉండేలా వైకేపీలోని ప్రతీ ఉద్యోగి కృషిచేయాలన్నారు. స్త్రీనిధి, ఉన్నతి, సీఐఎఫ్ రుణాలను సంఘాల్లోని సభ్యులందరికీ మంజూరు చేయడంతో పాటు వాటిని సకాలంలో రికవరీ చేయాలని సూచించారు. ప్రతీ గ్రామ సంఘం పరిధిలో కనీసం ఇద్దరు సభ్యులకు పీఎంఈజీపీ రుణాలు ఇప్పించి, వారితో స్వయం ఉపాధి పరిశ్రమలు నెలకొల్పేలా ప్రోత్సహించాలన్నారు. ఆడిట్‌లకు సహకరించాలని, మహాజన సభలు, గ్రామైఖ్య సంఘ ఎన్నికలు సకాలంలో పూర్తి చేయాలన్నారు. అంతర్గత ఆడిట్‌లు నిర్వహణలో గుర్తించిన లోపాలను వెంటనే సరిచేసుకోవాలని సూచించారు. విధులు నిర్లక్ష్యం చేసే సిబ్బందిపై చర్యలు తప్పవని స్పష్టంచేశారు. కార్యక్రమంలో వైకేపీ ఏపీడీ సావిత్రి, ఏసీ ఎ.చిరంజీవి, చేయూత డీపీఎం బి.రవికుమార్, స్త్రీనిధి ఏజీఎం ఉమామహేశ్వరరావు, ఫైనాన్స్ డీపీఎం లక్ష్మునాయుడు, లైవ్ స్టాక్ డీపీఎం మూర్తి, ఏపీఎంలు ఎస్.అప్పలనాయుడు, కె.హేమలత, దధికుమార్, సీతారాం, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పోలిపాడ్యమి పూజలు



రాజాం: మల్లికార్జునస్వామి ఆలయంలో హారతి అందుకుంటున్న భక్తులు



రాజాం సిటీ: గాయత్రి ఆలయం వద్ద కొలనులో దీపారాధన చేస్తున్న మహిళలు

పోలిపాడ్యమిని పురస్కరించుకుని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బుధవారం వేకువ జాము నుంచే భక్తులు ఆలయాల వద్దకు చేరుకుని అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు అరటితెప్పలపై దీపాలు వెలిగించి నాగావళి నదిలో విడిచిపెట్టారు. పలు గ్రామాల్లో వనసమారాధనలు నిర్వహించారు. రామభద్రపురంలో పోలిపాడ్యమి సందర్భంగా మహిళలు శునకానికి పూజలు చేశారు. ఇలా చేయడం వల్ల సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. – సాక్షి నెట్‌వర్క్



రామభద్రపురంలో శునకానికి ప్రసాదం పెడుతున్న మహిళలు

క్రీడా పోటీలను సమర్థవంతంగా నిర్వహించాలి

- రేపటి నుంచి ఆడుదాం ఆంధ్రా' పోటీలు
- పోటీల నిర్వహణపై వ్యాయామోపాధ్యాయులకు శిక్షణ



తెర్లాం: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ



సంతకవిటి: క్రీడా పోటీల నిర్వహణపై సూచనలు చేస్తున్న ఎంపీడీఓ జీవీ రవికుమార్, ట్రైనీ లక్ష్మణరావు

తెర్లాం: ఈ నెల 15 నుంచి నిర్వహించే 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో పంచాయతీ కార్యదర్శులు, వ్యాయామోపాధ్యాయులతో బుధవారం సమావేశం నిర్వహించారు. క్రీడా పోటీలను పారదర్శకంగా నిర్వహించాలని పీడీలు, పీఈటీలకు సూచించారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న ప్రతీ క్రీడాకారుడు పోటీల్లో పాల్గొనేలా పంచాయతీ కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో ఎంఈఓలు త్రినాథరావు, పాపారావు పాల్గొన్నారు.

● బాడంగి: గ్రామ సచివాలయ స్థాయిలో నిర్వహిస్తున్న 'ఆడుదాం ఆంధ్రా' ఆటల పోటీలు విజయవంతం అయ్యేలా స్థానిక ప్రజాప్రతినిధులు సహాయ సహకారాలు అందించాలని ఎంపీడీఓ ఆంజనేయులు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వ్యాయామోపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశమై క్రీడల నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్షించారు. గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తోందన్నారు. పోటీలను విజయవంతం చేయాలని కోరారు.

● రేగిడి: ఈనెల 15 నుంచి ప్రారంభమయ్యే 'ఆడుదాం ఆంధ్రా' పోటీలను పక్కాగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి ఎ.కళ్యాణచక్రవర్తి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో అన్ని పంచాయతీల కార్యదర్శులు, వ్యాయామ ఉపాధ్యాయులతో బుధవారం సమీక్షించారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులు వివరాలు సేకరించాలని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా పోటీలు ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్యామలాకుమారి, తదితరులు పాల్గొన్నారు.

● సంతకవిటి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీడీఓ రవికుమార్ ఆధ్వర్యంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లకు 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న ప్రతీ క్రీడాకారుడు పోటీల్లో పాల్గొనేలా చూడాలని, స్కోరు వివరాలు పారదర్శకంగా నమోదు చేయాలని మాస్టర్ ట్రైనీ బి.లక్ష్మణరావు సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ సీహెచ్.భాస్కరరావు, ఈఓపీఆర్డీ పుష్పాంజలి పాల్గొన్నారు.

● రాజాం సిటీ: 'ఆడుదాం ఆంధ్రా' పోటీలను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడీఓ బాసూరి శంకరరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, పీఈటీలు, హెచ్ఎంలు, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించారు. సచివాలయాల పరిధిలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను మండల స్థాయి పోటీలకు పారదర్శకంగా ఎంపిక చేయాలని సూచించారు. అనంతరం పొగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో క్రీడా మైదానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ వి.శ్రీనివాసరావు, ఎంఈఓ వై.దుర్గారావు, హెచ్ఎం శాసపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

● వంగర: 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలను పక్కాగా నిర్వహించాలని తహసీల్దార్ డి.ఐజాక్ అన్నారు. స్థానిక ఎంఆర్‌సీలో బుధవారం మండలంలోని పీఈటీలు, పీడీలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియతో పాటు క్రీడల నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలని ఎంఈఓ వై.దుర్గారావు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ హనుమంతు శోభిభూషణరావు, ఏఓ లోపింటి త్రినాథ్, ఈఓపీఆర్డీ గొబ్బూరు విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ ఉద్యోగుల సమ్మె

బాడంగి: కేంద్ర ప్రభుత్వం తమ న్యాయమైన కోర్కెలు తీర్చేంతవరకు నిరవధిక సమ్మె విరమించేది లేదని అఖిల భారత గ్రామీణ డాక్ సేవకుల సంఘ ప్రత్యేక ఈవైటీ, బొబ్బిలి బ్రాంచ్ కార్యదర్శి ఆర్.హేమలత అన్నారు. కేంద్ర సంఘం పిలుపుమేరకు మండలంలోని డొంకినవలస సబ్‌పోస్టాఫీస్ వద్ద బుధవారం రెండోరోజు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పెండింగ్‌లో ఉన్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వం మొండివైఖరితో వ్యవహరిస్తోందని, అందుకు నిరసనగా నిరవధిక సమ్మె చేపట్టినట్లు చెప్పారు. ఈ సమ్మెలో ఎస్ఓ పరిధిలోని బీపీఎంలు, రన్నర్లు పాల్గొన్నారు.

ఇరుముడి ధారణ

వంగర: మండలంలోని కె.కొత్తవలస గ్రామంలో అయ్యప్ప భక్తుల ఇరుముడి కార్యక్రమం బుధవారం ఘనంగ జరిగింది. గురుస్వామి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో స్వామికి అభిషేకాలు చేసి, ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గురుస్వాములు శ్రీనివాస శర్మ, సత్యం మాస్టారు, భాస్కరరావులను గ్రామస్తులు, అయ్యప్ప భక్తులు ఘనంగా సన్మానించారు.

సోషల్ మీడియా విభాగం పార్టీకి రక్షణ కవచం

- ఎమ్మెల్యే కంబాల జోగులు



సోషల్ మీడియా కన్వీనర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

రాజాం: వైఎస్సార్‌సీపీ బలంగా ప్రజల్లోకి వెళ్లేందుకు సోషల్ మీడియా నెట్‌వర్క్ ఎంతగానో పని చేస్తుందని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. వైఎస్సార్‌సీపీపై టీడీపీ, ఇతర పార్టీలు చేస్తున్న ఆరోపణలను సోషల్ మీడియా విభాగం సమర్థవంతంగా తిప్పికొడుతూ పార్టీకి రక్షణ కవచంలా పని చేస్తోందన్నారు. పట్టణంలోని సూర్యదుర్గా కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సోషల్ మీడియా కోఆర్డినేటర్లు 2019 ఎన్నికల్లో ఎంతో కష్టపడ్డారని, జగనన్నకు నిజమైన సైనికుల్లా పనిచేశారని గుర్తుచేశారు. రానున్న ఎన్నికల్లో కూడా మరింతగా కష్టపడి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకోవాలని కోరారు. కష్టపడి పనిచేసే ప్రతీ ఒక్కరికి పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ ఎస్సీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ కంబాల సందీప్, కంబాల సృజన, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ యలకల వాసునాయుడు, రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి మండలాలకు చెందిన సోషల్ మీడియా కన్వీనర్లు, కో-కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

వసతిగృహ విద్యార్థినులపై ప్రత్యేక శ్రద్ధ



వసతిగృహంలో సౌకర్యాలపై వార్డెన్ వద్ద ఆరాతీస్తున్న శంకరరావు

రాజాం సిటీ: వసతి గృహంలోని విద్యార్థినిలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు అన్నారు. బుధవారం రాజాం వచ్చిన ఆయన స్థానిక గిరిజన బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతిగృహంలో విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాలపై వార్డెన్ అనూరాధను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం ఆహారం అందించాలని సూచించారు. ఆయనతో పాటు మున్సిపల్ కమిషనర్ డీటీవీ కృష్ణారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు తలే రాజేష్, పాలవలస శ్రీనివాసరావు, పొట్నూ సత్యనారాయణగుప్త, తదితరులు ఉన్నారు. అనంతరం రాజాం రచయితల వేదిక నిర్వాహకులు గార రంగనాథంను కలిసి రాజాం చరిత్ర రచన ఎంతవరకు వచ్చిందని అడిగితెలుసుకున్నారు. సాహిత్యాభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని అభినందించారు.